# పోతన తెలుగు భాగవతము

## ఏకాదశ స్కంధము

### అనుక్రమణిక


ఏకాదశ స్కంధము

ఉపోద్ఘాతము ............................ 1

భూభారంబువాపుట .................. 1

యాదవులహతంబు .................. 2

కృష్ణసందర్శనంబు...................... 3

వసుదేవ ప్రశ్నంబు...................... 7

విదేహర్షభసంభాషణ .................. 9

హరిమునిసంభాషణ ................ 12

అంతరిక్షుసంభాషణ.................. 13

ప్రబుద్ధునిసంభాషణ.................. 15

పిప్పలాయనభాషణ ................ 16

ఆవిర్హోత్రుని భాషణ .................. 17

నారయణఋషి భాషణ ............ 19

వైకుంఠం మరలగోరుట.............. 25

ప్రభాసంకుబంపుట .................. 26

ఉద్ధవునకుపదేశం .................... 27

అవధూతసంభాషణ................. 29

శ్రీకృష్ణ నిర్యాణంబు .................. 40

పూర్ణి.................................... 43

ద్వాదశ స్కంధము..................... 1

ఉపోద్ఘాతము............................ 1

రాజుల యుత్పత్తి...................... 2

కల్క్యవతారంబు ....................... 5

కలియుగధర్మ ప్రకారంబు........... 9

కల్పప్రళయ ప్రకారంబు............ 10

ప్రళయ విశేషంబులును........... 11

తక్షకదష్టుడైన పరీక్షిన్మృతి........ 13

సర్పయాగ విరమణ ................ 14

పురాణానుక్రమణిక ................. 15

మార్కండేయోపాఖ్యానంబు....... 18

ద్వాదశాదిత్యప్రకారంబు ........... 21

పురాణగ్రంథ సంఖ్యలు............. 24

# పోతన తెలుగు భాగవతము

## ఏకాదశ స్కంధము

### ఉపోద్ఘాతము

11-1-క. శ్రీ సీతాపతి! లంకే 1
శాసురసంహారచతుర! శాశ్వత! నుతవా 2
ణీసత్యధిభూభవవ్ర 3
త్రాసురరిపుదేవజాల! రామనృపాలా! 4

11-2-వ. మహనీయగుణగరిష్ఠులగు న మ్మునిశ్రేష్ఠులకు నిఖిలపురాణ 1
వ్యాఖ్యాన వైఖరీ సమేతుండైన సూతుం డి ట్లనియె; నట్లు ప్రాయోప 2
విష్టుండైన పరీక్షిన్నరేంద్రుం గని శుకయోగీంద్రుం "డయ్యా! జన్మ 3
కర్మవ్యాధివిమోచనంబునకుఁ గారణంబగు దివ్యౌషధంబు గావున 4
శ్రీమన్నారాయణ కథామృతంబుఁ గ్రోలు" మని యిట్లనియె. 5

### భూభారంబువాపుట

11-3-మ. బలవత్సైన్యముతోడఁ గృష్ణుఁడు మహాబాహా బలోపేతుఁడై 1
కలనన్ రాక్షసవీరవర్యుల వడిన్ ఖండించి, భూభారము 2
జ్జ్వలమై యుండఁగ ద్యూతకేళి కతనం జావంగఁ గౌరవ్య స 3
ద్బలముంబాండవ సైన్యమున్నడఁచె భూభాగంబు గంపింపఁగన్. 4

11-4-వ. అంత. 1

11-5-క. మునివరులు సంతసిల్లిరి 1

11-70-తే.
ఋషభునకు నాత్మయోగ మీ రీతిఁ జెప్పె;
నచ్యుతుఁడు భూమిభారము నడఁప నంత
నొరిది నవతారములు దాల్చి నొంపు మీఱ
రాత్రిచరులను జంపె నీరసముతోడ.

11-71-వ.
అట్టి పరమేశ్వరుని లీలాగృహీతంబులగు మత్స్య కూర్మ వరాహ
నారసింహ వామన రామ రఘురామ రామ బుద్ధ కల్క్యాద్యవతా
రంబు లనేకంబులు గలవు; వాని నెఱిఁగి నుతియింప శేషభాషా
పతులకైన నలవి గాదు; మఱియును.

11-72-సీ.
నవ వికచ సరసిరుహ నయనయుగ! నిజచరణ
గగనచరనది జనిత! నిగమవినుత!
జలధిసుత కుచకలశ లలిత మృగమద రుచిర
పరిమళిత నిజహృదయ! ధరణిభరణ!
ద్రుహిణముఖ సురనికర విహిత నుతికలితగుణ!
కటిఘటిత రుచిరతర కనకవసన!
భుజగరిపు వరగమన! రజతగిరిపతివినుత!
సతతజపరత! నియమసరణి చరిత!

11-72.1-తే.
తిమి కమఠ కిటి నృహరి ముదిత! బలి నిహి
త పద! పరశుధర! దశవదన విదళన!
మురదమన! కలికలుష సుముదపహరణ!
కరివరద! ముని నర సుర గరుడ వినుత!

11-73-వ.
ఇ వ్విధంబునం బ్రవర్తిల్లిన శ్రీమన్నారాయణమూర్తి లీలావిలాసంబు
లనంతంబులు గలవు; మనోవాక్కాయకర్మంబుల హరిపూజనంబు
సేయక, విపరీత గతులం దిరుగుచుండు జడుల కెవ్విధం బగు
గతిగలుగు?" ననిన నప్పు డప్పుడమిఱేఁ డప్పరమపురుషుం

జూచి “యట్టి జడులు ముక్తి నొందు నుపాయం బెట్టు లంతయు నెఱింగింపుఁ” డనినఁ జమసుం డిట్లనియె

11-74-సీ.
“హరిముఖ బాహూరు వరపదాబ్జములందు
వరుసఁ జతుర్వర్ణ వర్గసమితి
జనియించె; నందులో సతులును శూద్రులు
హరిఁ దలంతురు; కలిహాయనముల
వేదశాస్త్ర పురాణ విఖ్యాతులై కర్మ
కర్తలై విప్రులు గర్వ మెసఁగి
హరిభక్తపరులను హాస్యంబు సేయుచు
నిరయంబు నొందుట నిజము గాదె?

11-74.1-తే.
మృదుల పక్వాన్న భోజనములను మాని
జీవహింసకుఁ జనువారిఁ జెందు నఘము;
హరి నుతింపక స్త్రీలోలుఁ డైనవాడు
నరకవాసుండు నగుచుండు ననవరతము.

11-75-వ.
అట్లు గావున గృహ క్షేత్ర పుత్త్ర కళత్ర ధనధాన్యాదులందు మోహితుండయి ‘ముక్తిమార్గంబు లప్రత్యక్షంబు’ లని నిందించువాఁడును, హరి భక్తివిరహితుండును, దుర్గతిం గూలుదు” రని మునివరుం డానతిచ్చిన విదేహుం డిట్లనియె.

11-76-ఆ.
“ఏ యుగంబునందు నే రీతి వర్తించు?
నెట్టి రూపువాఁడు? నె వ్విధమున
మును నుతింపఁబడెను మునిదేవగణముచే
విష్ణుఁ డవ్యయుండు విశ్వవిభుఁడు?”

11-77-వ.
అనిన విని యందుఁ గరభాజనుం డిట్లనియె; “ననేకావతారంబులు నానా రూపంబులును బహువిధ వర్ణంబులునుం గలిగి, రాక్షసు

